ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
శనివారం | 17 జనవరి 2026 | 9 పేజీలు


■ ముగ్గులతో పూదోటలా వాకిళ్లు ■ పతంగులతో యువకులు కేరింతలు
■ ఇంటింటా పిండివంటల ఘుమఘుమలు ■ భక్తులతో కిక్కిరిసిన ప్రముఖ పుణ్యక్షేత్రాలు..

# అంబరం.. సంక్రాంతి సంబరం



సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగలను సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. ఇంటి వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేశారు.. ఆవు పేడతో గొబ్బెమ్మలు చేసి పసుపు కుంకుమలతో అలంకరించారు. పిల్లా, పెద్దా తేడా లేకుండా పతంగులు ఎగురవేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పతంగులు ఆకాశంలో కమనీయ దృశ్యాలు కనువిందు చేశాయి. శుక్రవారం కనుమ సందర్భంగా రైతులు పశువులను అలంకరించి సాయంత్రం పంట చేల వద్దకు తీసుకువెళ్లి పూజలు చేశారు. పక్షులకు ధాన్యం వేశారు.

4లో





# అడవుల జిల్లా అభివృద్ధి నా బాధ్యత..!!

■ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ■ సదర్మాట్, చనాక-కోరట బ్యారేజిలు జాతికి అంకితం ■ ఆదిలాబాద్ జిల్లాపై వరాల జల్లు కురిపించిన సీఎం
■ జిల్లాకు మంజూరు చేసే యూనివర్సిటీ బాసరలో ఏర్పాటు చేస్తాం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

అడవుల జిల్లా గా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. శుక్రవారం ఆయన ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ జిల్లా భోర జ్ మండలం హత్తి ఘాట్ వద్ద పెన్ గంగా నది పై నిర్మించిన చనాక-కోరట బ్యారేజ్, నిర్మల్ జిల్లా పొనకల్ వద్ద నిర్మించిన సదర్మాట్ బ్యారేజిని ఆయన జాతికి అంకితం చేసారు. యాసంగి పంటకు నీరు విడుదల చేశారు. ప్రజా పాలన- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా రూ.386 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం నిర్మల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి జిల్లా పై వరాల జల్లు కురిపించారు.ఈ సందర్బంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని వ్యాఖ్యానించారు. అత్యంత వెనుకబడిన ఈ జిల్లాకు ఆశించిన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. రూ.676 కోట్లతో ప్రభుత్వం సదర్మట్ బ్యారేజ్ నిర్మాణం చేపట్టిందని సీఎం పేర్కొన్నారు. ఈ బ్యారేజ్ ద్వారా 18 వేల ఎకరాలకు సాగునీరును ప్రభుత్వం అందించనుందన్నారు. పోరాటాల గడ్డ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అని రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సరైన న్యాయం జరగలేదని అన్నారు. పాలమూరు జిల్లాతో  సమానంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఆదిలాబాద్‌కు కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే చనాక - కొరాట ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని అన్నారు. చనాక - కొరాట, సదర్మట్ బ్యారేజీలు గత పదేళ్లలో పూర్తికాలేదని  కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని గుర్తు చేసారు.  ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఇ వ్వనున్న యూనివర్సిటీని బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీని ప్రారంభిస్తామన్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆదిలాబాద్ యూనివర్సిటీని తానే ప్రారంభిస్తానని రేవంత్ చెప్పారు.కాళేశ్వరానికి రూ.లక్షా 10 వేల కోట్లు ఖర్చుచేసినా చుక్కనీరు రాలేదని విమర్శించారు. రైతులకు నీరు రావాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. నాగోబా జాతరకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రూ.300 కోట్లతో మేడారం ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని  సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.







## మున్సిపాలిటీలను
# పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

■ మంత్రి గడ్డం వివేక్ ■ రూ.45కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





## రోడ్డు ప్రమాదంలో
# దంపతులు దుర్మరణం

లక్షెట్టిపేట పట్టణంలో విషాదఛాయలు



## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

- రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు
- యాసంగి పంట కోసం గూడెం ఎత్తిపోతల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్ కుమార్ దీపక్

**దండేపల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలోని సాగుభూములకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని, రైతులు అధైర్యపడవద్దని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. దండేపల్లి మండలంలోని తానిమడుగు వద్ద గల గూడెం ఎత్తిపోతల పథకం నుంచి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులతో కలిసి సాగునీటి పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గూడెం ఎత్తిపోతల పథకం నుంచి సాగుభూముల చివరి ఆయకట్టు వరకు పంట సాగుకు అవసరమైన నీటిని అందిస్తారని తెలిపారు. రైతులకు అవసరమైన నీటిని ప్రణాళికాబద్ధంగా విడుదల చేస్తామని, ఈ నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి ధాన్యం సాగును సకాలంలో ప్రారంభించాలని, ఆలస్యంగా సాగు చేయడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. సాగుకు అవసరమైన నీటిని సమయానికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 20 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, కార్యాచరణ ప్రకారం సాగునీరు మరియు తాగునీటి అవసరాలకు వినియోగిస్తామని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో పంట సాగుకు అవసరమైన సాగునీటిని పూర్తి స్థాయిలో చివరి ఆయకట్టు వరకు అందించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. ఈ ప్రణాళికలో భాగంగా పైప్‌లైన్‌ల మరమ్మత్తులు చేపట్టి పనులు పూర్తిచేసి, సాగునీటి సరఫరాకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలులో అక్రమాల గుట్టురట్టు

**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కిష్టాపూర్ డీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 2024--25 సంవత్సరం రబీ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలులో జరిగిన అక్రమాల గుట్టును జైపూర్ పోలీసులు గురువారం రట్టు చేశారు. ఈ సందర్భంగా జైపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలోని డీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇన్‌చార్జిగా వ్యవహరించిన మాదాసు రమేష్ అనే వ్యక్తి 2024--2025 రబీ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలులో భారీ అక్రమాలకు పాల్పడినట్లు తెలిపారు. తన పేరిట ఉన్న భూముల్లో పండిన ధాన్యం కంటే ఎక్కువ పంట పండించినట్లు చూపిస్తూ, పీపీసీ ద్వారా వరి ధాన్యం కొనుగోలులో మరో వ్యక్తి భోగే మల్లయ్యతో కలిసి తప్పుడు రికార్డులు సృష్టించి రూ.38,15,700 మేర దుర్వినియోగానికి పాల్పడ్డట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ జైపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేయగా, విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. టేకుమట్ల ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ప్రధాన నిందితులైన మాదాసు రమేష్‌తో పాటు అతనికి సహకరించిన భోగే మల్లయ్యను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులను విచారించగా వరి ధాన్యం కొనుగోలులో తప్పుడు రికార్డులు సృష్టించి అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించిన జైపూర్ ఎస్సై శ్రీధర్‌ను ఏసీపీ వెంకటేశ్వర్ అభినందించారు.






### ఉద్యమ కళాకారుల
## పోరు దీక్షకు మద్దతు

**కాగజ్‌నగర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షకు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తన పూర్తి మద్దతు ప్రకటించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఉద్యమ కళాకారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చలో ఇందిరా పార్క్ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించి, వారి పోరాటానికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. నాడు తమ ఆటపాటలతో ఊరూరా ఉద్యమ జ్వాలను రగిలించిన కళాకారులు, నేడు తమ ఉపాధి కోసం రోడ్డెక్కడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా కళాకారుల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారని, ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి ఉద్యమ కళాకారులకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కళాకారుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తాము అండగా ఉంటామని, అసెంబ్లీలోనూ వారి గళాన్ని వినిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యమ కళాకారులు డోంగ్రి సంతోష్, మేడి కార్తీక్, పవన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## రిమ్స్‌లో పోస్టులకు దరఖాస్తులు

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రిమ్స్ వైద్య కళాశాలలో వివిధ విభాగాలలో డాక్టర్ పోస్టులను గౌరవ వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. అర్హులైన ట్యూటర్స్, సీఎంఓ, సివిల్ అసిస్టెంట్ సర్జన్, సీనియర్ రెసిడెంట్స్ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. పూర్తి వివరాలకు rimsadilabad. org, adilabad. telangana. gov. in వెబ్‌సైట్లను సంప్రదించవచ్చు. ఈ నెల 23న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు.



### ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
## జోగు రామన్న హౌస్ అరెస్టు

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్నను హౌస్ అరెస్టు చేశారు. జోగు రామన్నతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టు చేశారు. ఇలా బీఆర్ఎస్ నేతల అరెస్టులో జిల్లాలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చనాకా కొరాటా ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు రావడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి 50 వేల ఎకరాలకు నీరు అందించాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పూర్తిస్థాయిలో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి రైతులకు సంకల్పంతో కృషి చేశారని తెలిపారు. కానీ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఒక్క ఎకరాకు కూడా అందించకుండా ట్రయల్ రన్ చేయడం, దాన్ని ప్రారంభించడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. సీఎం పర్యటన నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి నుంచే పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని జోగు రామన్న మండిపడ్డారు. భేలా, జైనత్, ఆదిలాబాద్ మండల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం సమంజసం కాదని సూచించారు. ఒక్క ఎకరానికి కూడా నీరు అందించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను రైతులు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రైతు సమస్యలు పరిష్కరించడంపై ధ్యాసలేని ఈ ముఖ్యమంత్రి కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ట్రయల్ రన్ అంటూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు.



## బాబాపూర్‌లో ఎడ్లబండి పందాలు

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం ఎడ్లబండి పందాలను నిర్వహించారు. ఈ ఎడ్లబండి పందాలను ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రారంభించారు.



## అంధత్వ నిర్మూలనకు కృషి

**ముథోల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

అంధత్వ నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్ లావణ్య అన్నారు. ముథోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో బోస్లే గోపాలరావు పటేల్ కంటిద వాఖన ముథోల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి సర్వే నిర్వహించి కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులను వైద్యులు గుర్తించారు. వృద్ధులకు ప్రత్యేక హెూం కేర్ సర్వీస్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కంటి ఆపరేషన్ల నిమిత్తం వైద్య కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. కంటి దవాఖానా వారు ఉచితంగా రోగులకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు కంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సావిత్రి, నాయకులు అనిల్, చిన్న ముత్యం, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పతంగుల పండగ




**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పతంగుల పండగను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆసిఫాబాద్ పట్టణలోని స్థానిక హోలీట్రినిటీ ఉన్నత పాఠశాలలో సంక్రాతి పండగను పురస్కరించుకొని పతంగుల పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షాకార్యదర్శులు ఉదయబాబు, శ్రీనివాస్ లు కలిసి 100 మంది చిన్నారులకు పంతంగులు, దారం రీళ్ళు అందజేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అంతర్జాతీయ సభ్యులు ఏకిరాల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వాసవి ఆలయ కమిటి అధ్యక్షుడు రావుల శంకర్, క్లబ్ కోశాధికారి శ్రీధర్, మాజీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, శంకర్, వేణుగోపాల్, సభ్యులు రవీందర్, ప్రశాంత్, కృపాల్, జగదీష్, నితిన్, శ్రీనివాస్,నీలేష్, అమూల్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయనంగా భగవాన్ సత్య సాయి రథయాత్ర

**దండేపల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

భగవాన్ శ్రీ సత్య సాయి రథయాత్ర శుక్రవారం దండేపల్లి మండలంలోని మేదరిపేట. దండేపల్లిలో శోభాయాత్ర నిర్వహించారు. సత్య సాయి భక్తులు రథ యాత్రకు ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలతో బాజాభ జంత్రాలతో మంగళహారతులతో. స్వాగతం పలికారు. స్వామి వారి రథయాత్రకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. మహిళలు వృద్ధులు సైతం పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

సంక్రాంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా ప్రజలు వైభ వంగా నిర్వహించారు. అద్యంతం అబంరాన్నంటే లా సాగిన వేడుకల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్పంచు కున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పలు చోట్ల ఎడ్లబం డి పోటీలు, రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. కోడిపందాలు జరగకుండా పోటీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బాబాపూర్ గ్రామ ఒడ్డున సర్పంచ్ సత్రవేణి రాజన్న అధ్యక్షతన ఎడ్లబండి పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశా రు. న్యూరాజంపేటలో సర్పంచ్ పోచయ్య అధ్యక్షతన రంగువల్లుల పోటీలు నిర్వహించగా విజేతలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి బహుమతులు అందజేశారు. అం కుశాపూర్ నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, దస్నాపూరలో ఏఎంసీ చైర్మన్ మంగ, సందీప్‌నగర్‌లో సాయిరాం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి బహుమతులు ప్రదానం చేశారు. ఆసిఫా బాద్ పట్టణంలోని హెూలీ ట్రినిటి ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు ఉద యబాబు, శ్రీనివాస్ చిన్నారులకు పతంగులు పంపి ణీ చేశారు. నాయకులు విశ్వప్ర సాద్‌రావు, శ్యాం, బాలేష్‌గౌడ్, అరిగెల మల్లికార్జున్, ఏఎంసీ చైర్మన్ మంగ, వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు శ్రీని వాస్, వెంకటేశ్వ ర్లు, శంకర్, శ్రీధర్, శ్రీనివాస్, శంకర్, వేణుగోపాల్, రవీందర్, ప్రశాంత్, కృపాల్, జగదీష్, నితిన్, శ్రీనివాస్, నీలేష్, అమూల్ పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



**కుభీర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పార్డి (కే) గ్రామం ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సూపర్ పత్తి, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తన కంపెనీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బందెల గంగామణి సత్యనారాయణ, కంపెనీ ప్రతినిధి అభారావ్ సమక్షంలో పోటీలు జరిగాయి. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి గెలుపొందిన బందెల రాణి కి ప్రెషర్ కుక్కర్, 2వ బహుమతి సాతం సన్నుత కు మిక్సీ, మరో 10 మందికి హాట్ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దుంపెటి రాములు, ఉపసర్పంచ్ పట్టెపు పోశెట్టి, లంక పోశెట్టి, సుంకరి రఘు, మరాఠి శంకర్, ఓంకార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేయండి




**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో ఈనెల 18న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడ్డి భోజారెడ్డి, పి.రాజేశ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 33 జిల్లాల నుంచి 1000 మంది క్రీడాకారులు పాల్గొంటారని, వారికి శ్రీ సరస్వతి శిశు మందిర్, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వసతి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రారంభ వేడుకలకు ఎంపీ, అదిలాబాద్, ఖానాపూర్, బోథ్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ హాజరవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జక్కుల శ్రీనివాస్, జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, సీనియర్ పీడీ అల్లూరి దయానంద రెడ్డి పాల్గొన్నారు.




## ఫ్లూ అంటు వ్యాధులపై చికిత్సలు


**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఫ్లూ అంటువ్యాధి సంక్రమణ, వైరస్ వల్ల కలుగుతుందని ఇది దగ్గు, తుమ్ముల ద్వారా వ్యాపిస్తుంద యశోద హాస్పిటల్ పాలమానాలాజిస్ట్ సాయి రెడ్డి అన్నారు. నిర్మల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో ప్రజలకు సేవలు అందించేందుకు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎప్పుడైనా ఫ్లూ సంక్రమించవచ్చునని కానీ సాధారణంగా శీతాకాలంలో ఎక్కువ సంభవిస్తుందన్నారు. 65 ఏళ్ల పైబడిన వారు 5 ఏళ్ల లోపు వయస్సు పిల్లలు ఇన్‌ఫ్లుయెంజా వైరస్ వల్ల ప్రభావితమయ్యే ప్రమాదం ఎక్కువ ఉందన్నారు. నిర్మల్లోని దేవేందర్ రెడ్డి హాస్పిటల్లో ప్రతి నెలలో మొదటి శుక్రవారం తాము అందుబాటులో ఉంటామన్నారు. అవసరం ఉన్న వారు తమని సంప్రదించలన్నారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్ ముఖ్య కార్యదర్శి శ్రీకాంత్లు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనలో ఎర్ర చంద్రశేఖర్

**జన్నారం, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

సదర్మట్ బ్యారేజ్ శంకుస్థాపన కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జు పటేల్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పిటిసి ఎర్రచంద్రశేఖర్ జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్ జన్నారం సర్పంచ్ నందు నాయక్ పొనకల్ మాజీ సర్పంచ్ హనుమంతరావు ఉన్నారు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో తాము పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# అడవుల జిల్లా అభివృద్ధి నా భాధ్యత..!!

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సదర్మాట్, చనాక-కోరట బ్యారేజిలు జాతికి అంకితం**
**ఆదిలాబాద్ జిల్లాపై వరాల జల్లు కురిపించిన సీఎం**
**జిల్లాకు మంజూరు చేసే యూనివర్సిటీ బాసరలో ఏర్పాటు చేస్తాం**

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

అడవుల జిల్లా గా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. శుక్రవారం ఆయన ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ జిల్లా భోర జ్ మండలం హత్తి ఘాట్ వద్ద పెన్ గంగా నది పై నిర్మించిన చనాక–కోరట బ్యారేజ్, నిర్మల్ జిల్లా పొనకల్ వద్ద నిర్మించిన సదర్మాట్ బ్యారేజిని ఆయన జాతికి అంకితం చేసారు. యాసంగి పంటకు నీరు విడుదల చేశారు. ప్రజా పాలన– ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా రూ.386 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం నిర్మల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి జిల్లా పై వరాల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని వ్యాఖ్యానించారు. అత్యంత వెనుకబడిన ఈ జిల్లాకు ఆశించిన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. రూ.676 కోట్లతో ప్రభుత్వం సదర్మట్ బ్యారేజ్ నిర్మాణం చేపట్టిందని సీఎం పేర్కొన్నారు. ఈ బ్యారేజ్ ద్వారా 18 వేల ఎకరాలకు సాగునీరును ప్రభుత్వం అందించనుందన్నారు. పోరాటాల గడ్డ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అని రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సరైన న్యాయం జరగలేదని అన్నారు. పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఆదిలాబాద్‌కు కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే చనాక - కొరాట ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని అన్నారు. చనాక - కొరాట, సదర్మట్



బ్యారేజీలు గత పదేళ్లలో పూర్తికాలేదని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని గుర్తు చేసారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఇ వ్వనున్న యూనివర్సిటీ ని బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీని ప్రారంభిస్తామన్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆదిలాబాద్ యూనివర్సిటీని తానే ప్రారంభిస్తానని రేవంత్ చెప్పారు.కాళేశ్వరానికి రూ.లక్షా 10 వేల కోట్లు ఖర్చుచేసినా చుక్కనీరు రాలేదని విమర్శించారు. రైతులకు నీరు రావాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకెళు ్తన్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. నాగోబా జాతరకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రూ.300 కోట్లతో మేడారం ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

**ప్రధాని మోదీ చేతులమీదుగా ఎయిర్‌పోర్ట్ ప్రారంభిస్తాం...**

'ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నాం. దానిని ప్రధాని మోదీ చేతులమీదుగా ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్‌లో పరిశ్రమల అభివృద్ధికి 10వేల ఎకరాల భూసేకరణ జరుపుతామన్నారు. పరిశ్రమలు వస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు ఎన్నికలు ముగిసిన తర్వాత అభివృద్ధికి కలిసి పనిచేద్దాం. అందుకే ప్రతి మూడు నెలలకోసారి ప్రధానిని, కేంద్ర మంత్రులను కలుస్తున్నానన్నారు. బీజేపీ ప్రజా ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. నేను తరచూ ప్రధానిని కలవడంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాకు నరేంద్ర మోదీతో బంధుత్వం లేదు.. చుట్టమూ కాదు. ఆయన మనకు ప్రధాని.. ఆయనతో పనులు చేయించుకుంటున్నాం. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, పైరవీల కోసం పోవడం లేదు, పర్సనల్ ఎజెండా ఏమీ లేదు. ఎవరిని కలిసినా అభివృద్ధి కోసమే. కేంద్రం సహకారంతోనే అవసరమైన ఎయిర్ పోర్టులు, నిధులు వస్తున్నాయి. నాటి పాలకులు చేసిన అప్పులే ఇప్పుడు ఉరి తాడు అయ్యాయి. మేం ఫ్యూచర్ సిటీ అంటే మమ్మల్ని రియల్ ఎస్టేట్ బ్రోకర్స్ అంటున్నారు' అని ప్రతిపక్షాలనుద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. 'పదేళ్ల పాలనలో ఏమీచేయని వ్యక్తి ప్రజాపాలనను భరించలేక పోతున్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉన్న వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది. చేతనైతే మమ్మల్ని ఆశీర్వదించండి.. లేకుంటే ఫామ్‌హౌస్‌లోనే ఉండండి. మారీచుడు, సుగ్రీవుడు తరహాలో రాక్షసుల్లా.. అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. శుక్రాచార్యుడిలా ఫామ్‌హౌస్‌లో ఉన్న వ్యక్తి ప్రోత్సహిస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారు. బీఆర్ఎస్ నేతలకు అభివృద్ధి అంటే ఇష్టం లేకపోతే ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవచ్చు. బావాబామ్మర్దులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మొన్న పంచాయతీ ఎన్నికల్లో 66శాతం కాంగ్రెస్ సర్పంచ్‌లను ప్రజలు గెలిపించారు . వారి నమ్మకాన్ని వమ్ము చేయం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ మంచి వాళ్లను ఎన్నుకోండి. సమస్యలను పరిష్కరించే వాళ్లను, ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేసిన వాళ్లనే గెలిపించుకోండి. నేను ఓడిపోయిన వాళ్ల గురించి మాట్లాడను. మేం పాలకులం కాదు.. సేవకులం. మీ మనసు గెలుస్తాం.. రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తాం. 2038వరకు అధికారంలో ఉంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,జూపెల్లి కృష్ణా రావు, ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యే లు వెడ్మ భోజ్జు పటేల్, మహేశ్వర్ రెడ్డి,రామరావు పటేల్, పాయల్ శంకర్,అనిల్ జాదవ్ తో పాటు జిల్లాల ఉన్నతా ధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.








# మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

## మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, డి.సి.సి. అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అనుసంధానం చేస్తూ అంతర్గత రహదారులు నిర్మించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు పథకం ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 1వ వార్డు అల్లూరినగర్‌లో 73 లక్షల 46 వేల రూపాయలు, 2వ వార్డు తిలక్‌నగర్‌లో 72 లక్షల 56 వేల రూపాయలు, 7వ వార్డులో 72 లక్షల 56 వేల రూపాయలు, 8వ వార్డు చైతన్య కాలనీలో 1 కోటి 89 లక్షల రూపాయలు, 9వ వార్డు ఆర్.ఆర్. నగర్‌లో 46 లక్షల రూపాయలు, న్యూ తిమ్మాపూర్‌లో 52 లక్షలు 50 వేల రూపాయలు, ఓల్డ్ తిమ్మాపూర్‌లో 44 లక్షల 50 వేల రూపాయలు, 12వ వార్డు గాంధీనగర్ ప్రాంతంలో 6 లక్షలు 17 వేల రూపాయలు, 13వ వార్డు ఆమ్‌నగర్ ప్రాంతంలో 6 లక్షల 17 వేల రూపాయలు, 14వ వార్డు మల్లికార్జున నగర్ ప్రాంతంలో 27 లక్షల 22 వేల రూపాయలు, 16వ వార్డు గంగా కాలనీలో 34 లక్షల 64 వేల రూపాయల అంచనా వ్యయంతో టి.యు.ఎఫ్.ఐ.డి.సి., డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్., నగర అభివృద్ధి నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను ప్రణాళికబద్ధంగా వినియోగించి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు



తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే వేసవిలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అమృత్ పథకం క్రింద నీటి ట్యాంకులు, ఇతర అనుబంధ పనులను చేపట్టి కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలను తీర్చేందుకు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

**అయ్యప్ప దర్శనం ముగించుకొని వస్తువడగా ప్రమాదం**

**రోడ్డు దాటుతుండగా ఢీకొట్టిన వాహనం**

**లక్షెట్టిపేట పట్టణంలో విషాదఛాయలు**

**లక్షెట్టిపేట, జనవరి 16 (ప్రభాత సమాచారం)** పట్టణంలో వ్యాపారం నిర్వహిస్తున్న సత్యనారాయణ జనరల్ స్టోర్ యజమాని పాలకుర్తి సత్యనారాయణ, (63) రమా (59) దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 8 న ఇరువురు దంపతులు అయ్యప్ప మాలలో ఓ ప్రైవేట్ సర్వీస్‌లో శబరిమలై దర్శనానికి వెళ్లారు. 15 మకర సంక్రాంతి రోజున



అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని ప్రైవేట్ టూరిస్ట్‌లో తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి వద్ద బైపాస్ రోడ్‌లో స్వాముల కోసం రెండు గంటల సేపు టూరిస్ట్ నిలిపివేశారు. సముద్ర స్నానం, అక్కడున్న దేవాలయాలు సందర్శించి టూరిస్ట్ ఆపిన చోటికి వచ్చిన సత్యనారాయణ, రమ దంపతులు రోడ్డు దాటుతుండగా ఓ వాహనం ఢీకొని దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన దంపతుల మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పాలకుర్తి సత్యనారాయణ దంపతుల మృతితో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డుకు భైంసాకవి ఎంపిక

**కుభీర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)** తెలుగు అకాడమీ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డుకు భైంసాకు చెందిన కవి, పండితుడు, ఆధ్యాత్మికవేత్త జాధవ్ పుండలిక్ రావు పాటిల్ ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ఆంధ్ర సారస్వత పరిషత్తు హైదరాబాదు వారి ప్రాథమిక, ప్రవేశ, విశారద పూర్వభాగం, విశారద ఉత్తరభాగం పరీక్షలు 20 సంవత్సరాలు నిర్వహించి తెలుగు భాషాభివృద్ధికి పాటుపడినందుకుగాను. తెలుగు సాహిత్యంలో చిమ్నీలు, మధురవాణి నూతన ప్రక్రియలు సృష్టించినందుకుగాను, వివిధ ప్రక్రియలలో రచనలు చేసినందుకు గాను ఈ అవార్డుకు ఎన్నికైనట్లు తెలుగు అకాడమీ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకురాలు ఈశ్వరి భూషణ్ నుంచి నుంచి ఆహ్వానం అందుకున్నారు. ఎన్నికైన చేపి రావు పాటిల్ కు నిర్మల్ జిల్లా కవులు కడారి దశరథ్, కొండూరి పోతన్న, బసవరాజు, పోలీస్ భీమేష్, నేరెళ్ల హనుమంతు, కవయిత్రిలు దేవి ప్రియ, రావుల చంద్రకళ తదితరులు అభినందించారు.

# ఫిట్స్‌తో యువకుడు మృతి

**కాసిపేట, జనవరి 16 (ప్రభాత సమాచారం)** పండగ పూట రైతు కుటుంబంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కాసిపేట మండలంలోని కోమటిచేను పంచాయతీ పరిధిలోని రేగులగూడెంకు చెందిన జగదీశ్ (23) బుధవారం సాయంత్రం మేకలకు మేత కోసం గ్రామ శివారులోని వాగు వద్ద వెళ్లారు. వాగు ఒడ్డున మేత కోస్తుండగా పిట్స్ వచ్చి వాగులో పడిపోయాడు. గడ్డి కోసం వెళ్లిన కుమారుడు తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు రాత్రి వరకు గాలించినా ఆచూకీ దొరకలేదు. ఉదయం వాగు సమీపంలో చూడగా అతని మృతదేహం కనిపించింది.

## తెలంగాణలో హత్య చేసి..

# మహారాష్ట్రలో పూడ్చిపెట్టి..

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)** తెలంగాణలో ఓ మహిళను హత్య చేసి మహారాష్ట్రలో పూడ్చిపెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడకు చెందిన ఇమ్రానా జబీన్ అనే మహిళ దారుణ హత్యకు గురైంది. పిట్టలవాడలో ఒంటరిగా ఉంటున్న జబీన్‌కు పరిచయం ఉన్న ఇంద్రవెల్లికి చెందిన ఫారూఖ్‌ఖాన్‌కు ఆమె తన నగలను తాకట్టు పెట్టి మరీ డబ్బు అప్పుగా ఇచ్చింది. ఆ డబ్బు తిరిగి ఇవ్వాలని ఆమె ఒత్తిడి చేయడంతో ఫారూఖ్ ఇవ్వకుండా తప్పించుకున్నాడు. గత ఏడాది నవంబరు 25 నుంచి జబీన్ కనిపించకపోవడంతో ఆమె సోదరి మావల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అయితే ఈ నెల 11న ఆమె సోదరి మరో ఫిర్యాదు చేస్తూ తమ మేనమామ కుమారుడు మహ్మద్ తాహెర్ వద్ద జబీన్ వ్యక్తిగత ఫొటోలు ఉన్నాయంటూ, వాటితో బ్లాక్‌మెయిల్ చేశాడని, ఫారూఖ్‌ఖాన్‌తో పాటు అతనిపైనా అనుమానం ఉందని పేర్కొన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఫారూఖ్‌ఖాన్‌తో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా.. జబీన్‌ను పిట్టలవాడలోనే హత్య చేసి, అనంతరం కారులో మహారాష్ట్రలోని కిన్వట్ తాలూకా సార?ని సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న వంతెన కింద శవాన్ని పూడ్చిపెట్టినట్లు వెల్లడించారు. కాగా బుధవారం పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో శవాన్ని వెలికి తీసి, హత్యను నిర్ధారించి విచారణ కొనసాగిస్తున్నారు.

# హత్యాయత్నం కేసులో ఐదుగురు అరెస్ట్

## 14 రోజుల రిమాండ్ విధింపు



**జన్నారం, జనవరి 16 (ప్రభాత సమాచారం)** మంత్రాలు చేస్తున్నాడని అనుమానంతో కరెంటు షాక్ పెట్టి చంపడానికి ప్రయత్నించిన ఘటన లింగయ్య పల్లి గ్రామానికి చెందిన ఉడుతల చిన్న గంగయ్య కొత్త పుట్టిగూడ గ్రామంలో తన గొర్రెలకు మేత కోసమని దొడ్డి వేసుకొని అక్కడే పడుకుంటాడు. ఐతే తేదీ 12. సోమవారం నాడు రాత్రి ఒంటి గంట సమయంలో అత్రం తిరుపతి ఆత్రం అర్జున్ మెరుగు మహేష్ ఉడుతల మల్లేష్ కోవ అదిరావ్. ఈ ఐదుగురికి సంబంధించిన పశువులు చనిపోవడానికి మరియు వారి యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పాడవడానికి కారణం లింగాయపల్లికి చెందిన ఉడుతల చిన్న గంగయ్య మంత్రాలు చేయడం వల్లనే అనుకొని అతని చంపేస్తే మనకు ఎలాంటి సమస్యలు ఉండవని అనుకోని పైన తెలిపిన వ్యక్తులు ముందస్తు ప్రణాళిక ప్రకారం కరెంటు వైరు పెట్టి చంపడానికి పథకం పన్ని చంపడానికి ప్రయత్నించినారని దరఖాస్తు మీద కేసు నమోదు చేసి 14 రోజుల రిమాండ్ కి తరలించడం జరిగిందని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు

# క్రీడలతో మానసికోల్లాసం..శారీరక దృఢత్వం

## తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి





**దండేపల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, గ్రామీణ యువత ప్రతిభ చాటేందుకు క్రీడలు దోహదం చేస్తాయని తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కంది సతీష్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన తాళ్లపేట జట్టుకు రూ. 10 వేల నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్ గా నిలిచిన లక్షెట్టిపేట జట్టుకు రూ.5 వేల నగదు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. గెలుపుతో మురిసిపోకుండా, ఓటమితో కృంగిపోకుండా జీవితంలో రాణించడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, మాజీ ఎంపీపీలు జాబు కాంతారావు, గురువయ్య, అక్కల వెంకటేశ్వర్లు, సర్పంచులు పెంట సత్తయ్య, చిలుకూరి మహేష్, శంకరవ్వ, మాజీ ఎంపిటిసిలు కంది సతీష్ హేమలత, ముత్యాల శ్రీనివాస్, బొడ్డు కమలాకర్, వనపర్తి రవి, ఉపసర్పంచ్ ఫయాజ్, తిరుపతి నాయక్, స్థానిక నాయకులు అడాయి కాంతారావు, కన్నాక జంగు, సందేల తిరుపతి, శ్రీధర్, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జోగు రామన్నను
# పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా పోలీసులు అరెస్టు చేసిన ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి జోగు రామన్నను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం పరామర్శించారు. రైతుల పక్షాన పోరాడుతున్న జోగు రామన్న గొంతునొక్కడానికే అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. సీఎం పర్యటనను అడ్డుకుంటామని పిలుపునిచ్చిన మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా ముందస్తు హౌస్ అరెస్టు చేయడంతో ఇంటికి వెళ్లి జోగు రామన్నతో మాట్లాడారు. రైతుల కొరకు కొట్లాడుతున్న ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్టులు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం సిగ్గు చేటన్నారు.

# దంత ఆరోగ్యం పై చైతన్యం అవసరం

## ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**బెజ్జూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
ప్రజలు దంత ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శుక్రవారం బెజ్జూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో దంత వైద్య సేవలు అందించడానికి టిడి ఎస్ ఏ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. మారుమూల బెజ్జూరులో దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం




అభినందనీయం అన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు పాటించాలని నిర్లక్ష్యం చేయొద్దని, తంబాకు, గుట్కాలు, వస్తున్నాయని ప్రజలు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ మణిదీప్ బాలుసాని, బెజ్జూరు ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్లు శ్రీనివాస్, కీర్తి, సామల రసజ్ఞ, హర్షిని పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**జైనూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. ఇటీవల టిఆర్ఎస్ పార్టీ లో చేరిన పలువురు నాయకులు సైతం కాంగ్రెస్ పార్టీ గూటికి మళ్లి చేరుకున్నారు. పార్టీలో చేరిన వారిని నాయకులు పార్టీ కండువా కప్పి



సాధరంగా వాటిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖీద్ అహ్మద్, సీనియర్ నాయకులు మెస్రం అంబాజీ రావు, మాజీ ఎంపీటీసీ అజ్జు లాల, అహ్మద్ ఖాన్, నాయకులు షేక్ రహీం, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెందుర్ ప్రకాష్ , మాజీ ఉపసర్పంచ్ షేక్ అబ్బు, నాయకులు కోట్నాక్ దావలత్ రావు, సయ్యద్ వసీం, షేక్ మజర్, బూతాలే కిరణ్, గెడాం గోపీచంద్, సర్పంచ్ జాదవ్ విఠల్, దత్త, షాకిర్, మొహిద్దిన్, రియాజ్ ఖాన్, మగ్దూం ఖాన్, షేక్ ఉమర్, షేక్ నసీర్,షారుక్, మాజిద్, అన్వర్, సయ్యద్ సద్దాం తదితరులున్నారు.



## మానవత్వం చాటుకున్న
# 'అభిమన్యు' వాట్సాప్ గ్రూప్

**నార్నూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
మానవత్వం చాటుకున్న 'అభిమన్యు' వాట్సాప్ గ్రూప్.. మండలంలోని బాబేఝరి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మడావి రూప్ దేవ్ గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. దీంతో చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న అభిమన్యు వాట్సాప్ గ్రూప్ సభ్యులు స్పందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రూప్ అడ్మిన్, ఉపాధ్యాయుడు మెస్రం శేఖర్ చొరవ చూపి గ్రూప్ సభ్యులను సమన్వయ పరిచి మడావి చికిత్స కోసం 85 వేల రూపాయల విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాన్ని ఆదివాసీ సమాజ పెద్దల సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో అండగా ఉండటం సామాజిక సేవలో భాగమని మెస్రం శేఖర్ అన్నారు. పేద ప్రజల కష్ట సుఖలల్లో అభిమన్యు వాట్సాప్ కుటుంబం అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన అభిమన్యు గ్రూప సభ్యులను పలువురు అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావ్, సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయుడు లింగు, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సంతోష్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు చంద్రహరీ గ్రామస్థులు ఉన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**లక్షెట్టిపేట, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బొప్పు తిరుపతి (44 )వ్యక్తి పంటకు పిచికారి చేసే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు శుక్రవారం ఎస్సై గోపతి సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. తన భార్య లక్ష్మికి గత పది సంవత్సరాల నుండి మానసిక పరిస్థితి బాగుండటం లేదని, ఆసుపత్రుల వైద్యులు ఇచ్చిన మందులు వాడిన మానసిక పరిస్థితి కుదుట పడకపోవడంతో మృతుడు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. సంక్రాంతి పండుగ ఉండగా చుట్టుపక్కల అందరూ సంతోషంగా కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకుంటుండగా తన కుటుంబం మాత్రం ఇలా ఉందని మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు.


# రోడ్డు భద్రత నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలి

## 27వ తేదీ వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమ నిర్వహణ - ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ నితికా పంత్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుంచి ఈ నెల 27 వరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది ఆధ్వ ర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగం గా, మద్యం సేవించి, మొబైల్ ఉపయోగించి వాహనా లు నడపవద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతా యని వివరించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్ర మం శుక్రవారం నుంచి 27వ తేదీ వరకు కొనసాగు తుందన్నారు. అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, ప్రజల్లో రోడ్డుభద్రతపై చైతన్యం కల్పిస్తామని తెలిపారు.

# మున్సిపాలిటీలో తేలిన రిజర్వేషన్లు

**కాగజ్‌నగర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల కోసం చకచకా అడుగులు వేస్తోంది. ఓటరు తుది జాబితా జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో ప్రక్రియ పూర్తి చేసిన విషయం తెలిసిందే. తాజాగా జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో రిజర్వేషన్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. నోటిఫికేషన్ విడుదల కోసం అంతా నిరీక్షిస్తున్నారు. నోటిఫికేషన్ రాగానే అన్ని వివరాలు ప్రకటించేందుకు సన్నద్ధం చేస్తున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులకు 2011 జనాభా గణన ప్రకారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్ ప్రకటించారు. ఎస్సీ-5, జనరల్-8, మహిళలు-2, ఎస్టీ-1, జనరల్-1, బీసీ-9, మహిళలు 4 కేటాయించారు. ఈ ప్రక్రియ పూర్తి కావటంతో నోటిఫికేషన్ కోసం విడుదల కోసం అంతా నిరీక్షిస్తున్నారు. 2011 జనాభా గణన ప్రకారం ఈ కేటాయింపు చేశారు. నోటిఫికేషన్ విడుదల కాగానే వార్డుల వారీగా రిజర్వేషన్ ప్రకటించేందుకు అన్ని చర్యలు చేపట్టారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులుండగా, ఎస్టీ-2, ఎస్సీ-3, బీసీ-5, అన్ రిజర్వుడ్ మహిళ-6, అన్ రిజర్వుడ్ జనరల్-4 కేటాయించారు. రిజర్వేషన్ల జాబితాను ప్రకటించిన తర్వాత ఇప్పుడు ఆశావహుల్లో టెన్షన్ ఏర్పడింది. తమ వార్డుకు ఏ రిజర్వేషన్ వస్తోందని అంతా హైరానా పడుతున్నారు.





# సబ్బండ వర్గాల అభివృద్ధియే ప్రజాప్రభుత్వం ప్రధాన ధ్యేయం

**బాసరలో విశ్వ విద్యాలయ ఏర్పాటుకు చర్యలు.**
**సదర్మాట్ బ్యారేజికి పి. నర్సారెడ్డి పేరు పెడతాం.**
**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
సబ్బండ వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శుక్రవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా నూతన రేషన్ కార్డులు అందివ్వడంతోపాటు, ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి ఎన్నో రకాల పథకాలతో రాష్ట్ర ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, మహిళా సంఘాల సభ్యులను వెయ్యి బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూమిని హైదరాబాద్ నడి బొడ్డున మహిళా సంఘాలకు కేటాయించి, వారి ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా ప్రజల కోరిక మేరకు బాసరలో యూనివర్సిటీను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని వెల్లడించారు. ఇండ్లు లేని పేదలకు నిలువ నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని వివరించారు. అదిలాబాద్ జిల్లాలో పదివేల ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక వాడను నెలకొల్పుతామని చెప్పారు. దీని ద్వారా జిల్లా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాతో సమానంగా నిర్మల్ జిల్లాకు నిధులు కేటాయించి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చనక కొరాట, సదర్మాట్ బ్యారేజీల ద్వారా వీడు భూములు సస్య శ్యామలమవుతాయని తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా సంఘాలకు రుణాల చెక్కులను ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు కలిసి అందించారు. నిర్మల్ ఉత్సవాల



గోడ ప్రతులను ఆవిష్కరించారు.

**రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తాం:**
**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.**
రాష్ట్రంలోని రైతాంగానికి సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని అన్నారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి సాగునీరు అందిస్తామని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రాజెక్టులన్నింటిని ఆధునికరిస్తామని వివరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మిగిలి ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిచేస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదవారికి అందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు.

**ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు:**
**జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పేదల ఉన్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇల్లు లేని పేద వారందరికీ సొంతింటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశంతో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించామని చెప్పారు. అంతకుముందు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాజెక్టులన్నింటినీ ఆధునీకరించాలని కోరారు. నిర్మల్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని తెలిపారు. జెడ్పి భవన నిర్మాణం తో పాటు, రోడ్లు, వంతెనల నిర్మాణాలు మరమ్మత్తులు చేయాలని చెప్పారు. నిర్మల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన మేర నిధులు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దండే విటల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.













# ఫ్లాపుల తర్వాత సాలిడ్ హిట్..

నవీన్ పొలిశెట్టి హీరోగా, 'అనగనగా ఒక రాజు' సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధిస్తోంది. మారి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటించింది. సినిమా విజయవంతంగా సాగుతుండటంతో, నిర్మాత నాగ వంశీ హైదరాబాద్‌లో ప్రత్యేక థాంక్స్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంలో నాగ వంశీ మాట్లాడుతూ, "ఆరు సంవత్సరాల తర్వాత, ఈ సంక్రాంతి నాకు అత్యంత సంతృప్తి ఇచ్చింది. 'అల్లు అర్జున్ గారి 'అల వైకుంఠపురములో' తరువాత, ఇంత పెద్ద స్థాయి విజయాన్ని మనం సంక్రాంతి వేళ పొందాం. గత సంవత్సరం 'డాకూ మహారాజ్' వంటి టెక్నికల్‌గా హై వాల్యూ సినిమాను రూపొందించాము, కానీ అది డిస్ట్రిబ్యూటర్లకు ఆశించిన రాబడిని ఇవ్వలేదు. కానీ ఈసారి 'అనగనగా ఒక రాజు'తో మేము నిజంగా రాక్ చేసాము," అన్నారు."నా పక్కన నిలిచిన ప్రేక్షకులు, మీడియాకు నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెబుతున్నాను. గత కొన్ని నెలల్లో నా సినిమాలు ('కింగ్‌డమ్', 'మాస్ జాతర') సక్సెస్ సాధించలేదు. కానీ ఈసారి, టాప్ ప్రొడ్యూసర్లు నాకు మద్దతు ఇచ్చారు, దానితో చాలా ఆనందంగా ఉన్నాను.""అనగనగా ఒక రాజు' విజయానికి ప్రేక్షకులు, మీడియా, నిర్మాతల మద్దతు ప్రధాన కారణం అని నాగ వంశీ స్పష్టంగా పేర్కొన్నారు. సినిమా మంచి టికెట్ సేల్స్, పాజిటివ్ టాక్, బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్‌తో ఈ సంక్రాంతి ప్రత్యేకంగా నిలిచింది.మొత్తంగా, ఈ సినిమా నవీన్ పొలిశెట్టి కెరియర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిగా మారినట్లు, నాగ వంశీ తన స్పీచ్ లో తెలిపారు. ప్రేక్షకులు ఆశించిన వినోదం, సస్పెన్స్, కామెడీ, ఎమోషనల్ టచ్ అన్ని ఈ సినిమాలో ఉండటంతో ఈ సంక్రాంతి మరవలేని విజయంగా నిలిచింది.



# బిచ్చగాడిలా విజయ్ సేతుపతి..

పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న కొత్త సినిమాతో దర్శకుడు పూరి జగన్నాథ్ మరోసారి హాట్ టాపిక్ అయ్యారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్నారు. ఆయనకు జోడిగా సంయుక్త హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాను పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ (పూరి కనెక్ట్స్ ) కలిసి, అలాగే జేబీ మోహన్ పిక్చర్స్ బ్యానర్‌పై జేబీ నారాయణ రావు కొండ్రోల్ల నిర్మిస్తున్నారు.విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాకు 'స్లమ్ డాగ్ - 33 టెంపుల్ రోడ్'అనే ఆసక్తికరమైన పేరు పెట్టారు. విడుదలైన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది.ఈ పోస్టర్‌లో విజయ్ సేతుపతి చాలా భిన్నమైన పాత్రలో కనిపిస్తున్నారు. ఆయన ఒక భిక్షగాడి పాత్రలో నటిస్తున్నట్టు కనిపిస్తోంది. చిరిగిన బట్టలు, పొరలుగా వేసుకున్న దుస్తులు, చేతిలో రక్తపు మరకలతో ఉన్న పెద్ద కత్తి ఆయన పాత్ర ఎంత కొత్తగా ఉంటుందో చూపిస్తున్నాయి. ఆయన లుక్ పూర్తిగా రఫ్‌గా, భయపెట్టే విధంగా ఉంది.పోస్టర్ లో చుట్టూ డబ్బు నోట్ల కుప్పలు, చెక్క పెట్టెలు పడివుండటం కనిపిస్తుంది. కథ పెద్ద మొత్తం డబ్బు చుట్టూ జరిగే అంశాలు ఉంటాయనే అంచనాలు పెరిగాయి. పూరి జగన్నాథ్ తన హీరోలను కొత్త కోణంలో చూపించడంలో నిపుణుడు. ఈసారి కూడా విజయ్ సేతుపతికి చాలా కొత్త, విభిన్నమైన పాత్రను రాసినట్లు తెలుస్తోంది.ముందుగా విడుదలైన ప్రీ లుక్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి కళ్లకు సంబంధించి ఓ ప్రత్యేక అంశం ఉంటుందని సంకేతాలు వచ్చాయి. అయితే తాజా ఫస్ట్ లుక్ ద్వారా ఆయన పాత్ర అమాయకంగా కాకుండా చాలా రా, భయంకరమైన స్వభావంతో ఉంటుందని స్పష్టమైంది. చేతిలో రక్తపు కత్తి, చుట్టూ డబ్బు కుప్పలు ఈ పాత్ర ఎంత బలమైందో చూపిస్తున్నాయి.ఈ సినిమాలో టబు, దునియా విజయ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమాకు సంగీతం హర్షవర్ధన్ రమేశ్వర్ అందిస్తున్నారు. ఈ చిత్రం పలు భాషల్లో విడుదల కానుంది. సినిమా రిలీజ్ డేట్‌ను చిత్రబృందం త్వరలో ప్రకటించనుంది.'స్లమ్ డాగ్ - 33 టెంపుల్ రోడ్' విజయ్ సేతుపతి కెరీర్‌లో మరో ప్రత్యేకమైన సినిమాగా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# జెట్ స్పీడ్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్'..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. 'దే కాల్ హిమ్ ఓజీ'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న తర్వాత పవన్ మరింత ఉత్సాహంగా సినిమాలు చేస్తున్నారు. రాజకీయాల్లో కొనసాగుతూనే అభిమానులను అలరించే సినిమాలు చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలోనే ప్రస్తుతం ఆయన చేతిలో ఉన్న ముఖ్యమైన ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్.ఈ చిత్రానికి పవన్ వీరాభిమాని అయిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. గబ్బర్ సింగ్ తర్వాత ఈ ఇద్దరి కలయిక కావడంతో సినిమాపై భారీ హైప్ ఏర్పడింది. టాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పవన్ వింటేజ్ లుక్ వీడియోలు, డాన్స్ స్టెప్స్‌కు అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. పవన్‌ను అభిమానులు కోరుకునే విధంగా చూపించేందుకు హరీశ్ శంకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓటీటీ డీల్ అధికారికంగా బయటకు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ డీల్ భారీ మొత్తానికి కుదిరినట్లు సమాచారం. అయితే ఖచ్చితమైన మొత్తం ఇంకా ప్రకటించలేదు. సోషల్ మీడియాలో వినిపిస్తున్న వార్తల ప్రకారం ఈ ఓటీటీ రైట్స్ విలువ 80 నుంచి 120 కోట్ల రూపాయల మధ్య ఉండొచ్చని టాక్.ఇక థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ పరంగా కూడా ఈ సినిమాకు మంచి ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పూర్తయ్యేలోపే డిస్ట్రిబ్యూటర్లు అడ్వాన్స్‌లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారట. అయితే నిర్మాతలు మాత్రం తొందరపడకుండా, టీజర్, ట్రైలర్ విడుదలైన తర్వాత డీల్స్ ఫైనల్ చేయాలనే ఆలోచనలో ఉన్నారని ఫిలింనగర్‌లో మాట వినిపిస్తోంది.ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే అశుతోష్ రాణా, నవాబ్ షా, గౌతమి, చమ్మక్ చంద్ర తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమాకు సంగీతం దేవిశ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'దేఖ్ లేంగే సాలా' అభిమానులను బాగా ఆకట్టుకుంది.సినిమాకు స్క్రీన్ ప్లే దశరథ్, రమేష్ రెడ్డి అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని అయాంక బోస్, ఎడిటింగ్‌ను కార్తీక్ శ్రీనివాస్ చేస్తున్నారు. ప్రస్తుతం పవన్ తన షూటింగ్‌లో ఎక్కువ భాగం పూర్తి చేసినట్లు సమాచారం. కొంత ప్యాచ్ వర్క్ మాత్రం మిగిలి ఉందని టాక్.సమ్మర్ కానుకగా 2026 ఏప్రిల్‌లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఓజీతో పవన్ తన మార్కెట్‌ను మరోసారి నిరూపించడంతో, ఇప్పుడు అందరి చూపు ఉస్తాద్ భగత్ సింగ్‌పైనే ఉంది. అభిమానుల అంచనాలకు తగ్గ సినిమా అవుతుందనే నమ్మకం ట్రేడ్ వర్గాల్లో కనిపిస్తోంది.

# టాలీవుడ్ క్రష్ గా..



టాలీవుడ్ యూత్ ఫోకస్ పడిన బ్యూటీల్లో ఇప్పుడు అందాల ఆషిక రంగనాథ్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే కన్నడ సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, క్రమంగా తెలుగు సినీ ఇండస్ట్రీలో కూడా తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తోంది. వివిధ కన్నడ చిత్రాలతో మెప్పించిన బ్యూటీ.. నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అమిగోస్ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. డెబ్యూతో అందరినీ ఆకట్టుకుందని చెప్పాలి.ఆ తర్వాత కింగ్ నాగార్జున లీడ్ రోల్ పోషించిన నా సామి రంగ సినిమాతో మరింతగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఆషిక.. ఈ సంక్రాంతికి విడుదలైన భర్త మహాశయులకు విజ్ఞప్తితో ఇప్పుడు థియేటర్స్ లో సందడి చేస్తోంది. మూవీలో ప్రత్యేకమైన పాత్రలో, వివాహితుడైన హీరోకి గర్ల్‌ఫ్రెండ్ గా ఆషిక కనిపించారు. స్టోరీ పరంగా సున్నితమైన పాత్ర అయినప్పటికీ, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.సినిమా మొత్తంలో ఆమె పాత్రకు ఉన్న ఇంపార్టెన్స్, గ్లామర్ తో పాటు క్యారెక్టర్ ఫ్రెష్ నెస్ ను కూడా చూపించడంతో.. మూవీ రిలీజ్ అయ్యాక ఆమె కోసం జోరుగా చర్చ జరుగుతోంది. అయితే ఈ ఏడాది సంక్రాంతి సీజన్ లో ఒకేసారి పలు చిత్రాలు పోటీగా ప్రేక్షకుల ముందుకు వచ్చినా.. ఆషిక నటనపై ప్రత్యేకంగా మాట్లాడుకోవడం విశేషం. సోషల్ మీడియాలో ఆమె కోసమే డిస్కషన్లు జరుగుతున్నాయి.ప్రస్తుతం నెట్టింట ఆషిక ఫోటో షూట్లు, సినిమా క్లిప్పులు వైరల్ కావడం, ఫ్యాన్ పేజీలు పెరగడం చూస్తే, టాలీవుడ్ యూత్ డ్రీమ్ గర్ల్ ఆమెనే అని అనిపిస్తోంది. భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీ కథలో పెద్ద ఎమోషనల్ సీన్లు లేకపోయినా, తన పాత్ర పరిధిలో అమ్మడు ఆకట్టుకునేలా కనిపించిందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. చాలా బాగా నటించారని అంతా కొనియాడుతున్నారు.అదే సమయంలో యాక్టింగ్ పరంగా ఇంకాస్త డెవలప్ అయితే ఇంకా సూపర్ అని అంటున్నారు. డైలాగ్ డెలివరీ, ఎమోషన్స్ ఎక్స్‌ప్రెస్ చేయడంలో ఇంకా మెళకువలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడు ఇండస్ట్రీలో గ్లామర్ హీరోయిన్ గానే కాకుండా స్ట్రాంగ్ యాక్ట్రెస్ గా సత్తా చాటవచ్చని, భారీ అవకాశాలు వస్తాయని చెబుతున్నారు. తద్వారా స్టార్ హీరోయిన్ గా మారగలరని అంటున్నారు.ఇక ఆషిక రంగనాథ్ అప్ కమింగ్ చిత్రాలపై కూడా అందరి దృష్టి పడింది. మరికొద్ది రోజుల్లో ఆమె విశ్వంభర సినిమాతో థియేటర్స్ లోకి రానున్నారు. మెగాస్టార్ చిరంజీవి లీడ్ రోల్ లో నటించిన ఆ మూవీ.. సమ్మర్ లో విడుదల కానుంది. అదే సమయంలో కోలీవుడ్ హిట్ మూవీ సర్దార్ సీక్వెల్ కూడా ఆమె చేతిలో ఉంది. మరి తన కొత్త సినిమాలతో ఆషిక ఎలా మెప్పిస్తారో.. ఫ్యూచర్ లో ఎంతటి బెస్ట్ స్టేజ్ కు రీచ్ అవుతారో వేచి చూడాలి.

# జనరల్ GENERAL NEWS

